క్లుప్తంగా

ఎస్‌టీయూ టీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక


బి.రవి, అధ్యక్షుడు

నేరేడుచర్ల : ఎస్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.రవి, ప్రధాన కార్యదర్శిగా టీఎల్ నర్సింహారావులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, లింగయ్య తదితరులు ఉన్నారు.

ఆలయాల ఉత్సవ కమిటీల నియామకం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని రేబల్లెలో గల రెండు దేవాలయాల ఉత్సవ కమిటీలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నియమించినట్లు ఈఓ లక్ష్మణరావు గురువారం తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎం.తిరుపతిరెడ్డి, సభ్యులుగా జి.వెంకయ్య, ఎ.మాధవి, డి.నాగరాజు, బి.వెంకటేశ్వరరెడ్డి, డి.ప్రసన్నకుమార్‌లను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీశారదా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బి.శ్రీనివాసరెడ్డి, సభ్యులుగా వై.చంటి, వై.అసనమ్మ, ఎస్.సైదులు, బి.సంజీవరెడ్డి, శ్రీరామ చంద్రమౌళీశ్వరులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

పోరాడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం


సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథాలో చేరుతున్న పలువురు కార్యకర్తలు

మోతె : ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. గురువారం మోతె మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారు ఆ పార్టీ నుంచి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలో చేరారు. వారికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో చెరుకు యల్లన్న, మహేష్, గణేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఏఐసీకేఎస్ జిల్లా కార్యదర్శులు అరుణ, నరసన్న, రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్, వజీర్, నవీన్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగులు అందజేత


గొడుగులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గరిడేపల్లి : మండలం కేంద్రంలో చెప్పులు కుట్టుతూ జీవనం సాగిస్తున్న మేరిగా వెంకటయ్య, పొనుగోడు సెంటర్‌లో చిరు వ్యాపారం చేస్తున్న పల్లి అన్నమ్మలు నిత్యం ఎండలో ఉంటుండడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్ఐ రాములు చేతుల మీదుగా గొడుగులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, గెజిటెడ్ ఉపాధ్యాయులు సువర్ణ, కందిబండ శ్రీనివాస్, సుందరి నాగయ్య, చిత్రం విశ్వనాథ్, పూర్ణచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

మఠంపల్లి : ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కూలీలకు ఏటా 200 రోజుల పనిదినాలతో పాటు రోజుకు రూ.600 కూలి చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు కోరారు. గురువారం మఠంపల్లిలోని మండల సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వామ పక్షాలు కార్మికుల పక్షాన పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటరులో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సుధాకర్‌రెడ్డి, కాసాని యల్లయ్య, పీరయ్య, వెంకన్న, తిరపయ్య, రవి, లింగయ్య పాల్గొన్నారు.

అడుగంటిన రైతన్న ఆశలు


హుజూర్‌నగర్ శివారులో అడుగంటిన బావి


అనుములగూడెంలో నీరు అందక బెట్టదశకు చేరుకున్న వరి పంట

- భూగర్భ జలాలు పడిపోవడంతో ఎండిన బావులు, తగ్గిన బోర్లు
- పొలాలు పారక రైతన్నకు కష్టాలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో యాసంగి సీజన్‌లో సాగు చేసిన వరి పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. బావులు, బోర్లు ఆధారంగా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు సాగు చేపట్టారు. కానీ భూగర్భజలాలు అడుగంటడంతో పంట చేతికొచ్చే సమయంలో సరిపడా నీరు అందక బెట్టదశకు చేరుకుంటున్నాయి. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

తాలుగా మారుతున్న గింజ..

నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఈ సీజన్‌లో దాదాపు 1.18,920 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. చింతలపాలెం మండలంలో 888 ఎకరాలు, గరిడేపల్లి మండలంలో 29,843 ఎకరాలు, హుజూర్‌నగర్ మండలంలో 22,704 ఎకరాలు, మఠంపల్లి మండలంలో 19,264 ఎకరాలు, మేళ్లచెరువు మండలంలో 8,472 ఎకరాలు, నేరేడుచర్ల మండలంలో 20,682 ఎకరాలు, పాలకవీడు మండలంలో 17,067 ఎకరాలలో వరి పంట వేశారు. రైతులు ఎకరానికి రమారమి రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కానీ పొట్టదశకు చేరుకునే సరికి భూగర్భ జలాలు అడుగంటి పంటకు సరిపడా నీరు అందడం లేదు. దీంతో గింజలు తాలుగా మారి తీవ్ర నష్టం వాటిల్లేలా ఉంది.

సాగర్ నీరు వదిలితేనే..

అయితే నియోజకవర్గంలో సాగు చేసిన 1.18 లక్షల ఎకరాల్లో మందుగా సాగు చేసిన పంటలో ఇప్పటివరకు దాదాపు 10 వేల ఎకరాల్లో కోతలు పూర్తి అయ్యాయి. మిగిలిన పంటలో 80 శాతం పంటకు సరిపడా నీరు అందడం లేదు. కావున ప్రభుత్వం సాగర్ నీరు వదిలితేనే మిగిలిన పంట చేతికి వస్తుందని లేకుంటే పంటను వదులుకోవాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


భూగర్భ జలాలు అడుగంటడంతో తగ్గిన బోరు

మత్స్య సొసైటీ ఎన్నికలో గందరగోళం

- నామినేషన్ల స్వీకరణను అడ్డుకున్న పలువురు గ్రామస్తులు
- ఎన్నికల అధికారితో వాగ్వాదం
- తమ సభ్యత్వాలను అకారణంగా తొలగించారని ఆరోపణ


నారాయణపురం గ్రామ పంచాయతీ వద్ద అధికారితో వాగ్వాదం చేస్తున్న పలువురు గ్రామస్తులు

చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో గల ఊర చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో గందరగోళం నెలకొంది. ఇటీవల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయింది. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఎన్నికల అధికారి అంజయ్య వచ్చారు. ఈక్రమంలో పలువురు నామినేషన్ల ప్రక్రియను అడ్డుకున్నారు. సొసైటీలో మొదటి నుంచి అన్ని కులాల వారికి కలిపి 239 మందికి సభ్యత్వాలు ఉన్నాయని, సొసైటీ ప్రారంభం నుంచి గ్రామంలోని అన్ని కులాలతో పాటు చిలుకూరు, పాలెఅన్నారం, నారాయణపురం గ్రామాలకు చెందిన వారికి సభ్యత్వాలు ఉన్నాయని, కానీ ప్రస్తుతం కేవలం 65 మందికే సభ్యత్వాలు ఉంచారని మిగిలిన వాటిని ఉద్దేశపూర్వకంగా తొలగించారని, సభ్యత్వాల వ్యవహారం తేలేవరకు ఎన్నికలు నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు అధికారి, గ్రామస్తుల మధ్య వాగ్వాదం జరిగింది. అర్హులందరికీ సభ్యత్వాలు ఇచ్చిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని పలువురు గ్రామస్తులు కోరడంతో ఎన్నికల అధికారి అక్కడ నుంచి వెళ్లిపోయారు. గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో ఎన్నికల అధికారి చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇచ్చారు.

కుష్టువ్యాధిపై అవగాహన ఉండాలి

అనంతగిరి : కుష్టు వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని త్రిపురవరం పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. గురువారం మండలంలోని త్రిపురవరంలో ఇంటింటికీ తిరిగి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. డాక్టర్ హరనాథ్, ప్రసన్న, ఆరోగ్య సిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మహేశ్వరి, ఆశాలు పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న కోరారు. గురువారం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్, పోష్టికాహార లోపం, హార్మోన్ల మార్పులు, మానసిక ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, డాక్టర్.ప్రసన్న, స్టాఫ్ నర్స్ రత్నమేరి, సిబ్బంది శైలజ, మహేష్, కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మహేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి


హుజూర్‌నగర్ : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న సీఐ చరమందరాజు


నేరేడుచర్ల : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

హుజూర్‌నగర్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సీఐ చరమందరాజు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు దీనా చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హ్యాండ్స్ మినిస్ట్రీస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు జయవాణి దేవి, అబ్దుల్ లతీఫ్, ట్రస్ట్ చైర్మన్ గుండు శామ్యూల్, సభ్యులు గుండు రిబ్కా, సందీప్, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రసాద్, విజయలక్ష్మి, శైలజ, అస్మా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నడిగూడెం : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయుడు జి.రామదాసు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు శారద, నాగలక్ష్మి, సునీతకుమారి, శ్రీనివాసరావు, చిన్నప్ప, బ్రహ్మానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

మోతె : మండలంలోని నామవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సుధాకర్ పీవీసీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బీఎల్ఎస్ చారి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

అనంతగిరి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కొల్లు రామతులసి పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయులు సుకన్య, కృష్ణవేణి, కనకారావు, శ్రీనివాస్, గఫ్ఫార్, పీఈటీ కొండలు, రికార్డు అసిస్టెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరు : వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గరిడేపల్లి : పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎంఈఓ చత్రు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సాయిలు, జానకిరాములు, రాజమహేందర్, సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

చిలుకూరు : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. గురువారం చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

నేరేడుచర్ల : పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని నేరేడుచర్ల, దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల, దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశాల్లో వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, కోటిరెడ్డి, వెంకటకృష్ణ, శంకర్, నర్సకుమారి, సైదులు, బషీర్‌ఖాన్, సోని, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, మాధవి, నర్సింహారావు, అన్నపూర్ణ, కల్యాణి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, భవానీ, శ్రవంతి, కల్పన తదితరులు ఉన్నారు.


మోతె : విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందజేస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులు


నడిగూడెం : విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు


గరిడేపల్లి : వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంఈవో చత్రునాయక్, ఉపాధ్యాయులు

రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

గరిడేపల్లి : మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుదామని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలపై గురువారం మండలంలోని వెలిదండ గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు కామళ్ల శ్రీను, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేష్, రైతు కూలీ సంఘం నాయకులు మాశెట్టి అంజయ్య, పెద్ద సాంబయ్య, పర్వతాలు, లచ్చయ్య, శ్రీహరి, అంజయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

గరిడేపల్లి: మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నాబార్డు సహకారంతో గురువారం సూర్యాపేట మండలం భాషానాయక్ తండాకు చెందిన మహిళలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్. సుగంధి మాట్లాడుతూ.. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో ఉత్పత్తులు తయారు చేసుకుని ఆదాయం పొందవచ్చని సూచించారు. రాగి లడ్డు, జొన్న మురుకుల తయారీపై ప్రాక్టికల్ సెషన్ నిర్వహించినట్లు తెలిపారు. బేకరి ఉత్పత్తులను తయారు చేసుకొని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి పొందవచ్చని అన్నారు. మహిళలు పెరట్లో కూరగాయలు, కోళ్ల పెంపకం, నర్సరీ మొక్కల పెంపకం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో 20 మంది మహిళలు పాల్గొని కేవీకేలో ఉన్న యూనిట్స్‌ను సందర్శించారు.


చిరుధాన్యాలతో ఉత్పత్తుల తయారీ విధానాలను తెలుసుకుంటున్న మహిళలు

స్పీకర్, మంత్రులకు ఘన స్వాగతం


స్పీకర్ ప్రసాద్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటిలకు జ్ఞాపికలు బహూకరిస్తున్న ప్రజాప్రతినిధులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఫణిగిరి గుట్ట వద్ద గల సింగిల్ బెడ్‌రూం ఇళ్ల పునః నిర్మాణ పైలాన్ ఆవిష్కరణ, పట్టణంలో క్రిస్టియన్ శ్మశాన వాటిక, టౌన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు గురువారం హుజూర్‌నగర్‌కు వచ్చిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు ఘన స్వాగతం లభించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్‌లో దిగిన వారికి జిల్లా కలెక్టర్ వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, హౌసింగ్ ఎస్పీ రవీంద్రరావులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి జ్ఞాపికలు బహూకరించారు. కాగా, స్పీకర్, మంత్రుల రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు డీవీ, సుంకరి శివరాంయాదవ్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, దొంతగాని శ్రీనివాస్, చక్ర వీరారెడ్డి, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఈడ్పుగంటి సుబ్బారావు, భాస్కర్ రెడ్డి, కొట్టే సైదేశ్వరరావు, మంజునాయక్, కె.మహేష్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళా పోషకుల విలువ వెలకట్టలేనిది


యాతవాకిళ్లలో సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మఠంపల్లి : రంగస్థల కళలు అంతరించిపోకుండా కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ కళారంగాన్ని నిలబెడుతున్న కళాపోషకుల విలువ వెలకట్టలేనిదని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు, నంది అవార్డు గ్రహీత కంబాల శ్రీనివాస్ అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని యాతవాకిళ్లలో శ్రీవెంకటేశ్వర నాట్యకళామండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకాన్ని మాజీ సర్పంచ్‌లు కోలాహలం కృష్ణంరాజు, లక్ష్మీనరసింహరాజులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాగా, ఈ నాటకంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సీనియర్ కళాకారులు పాల్గొని పద్య, గద్యాలతో రంజింపజేశారు. కార్యక్రమంలో ప్రముఖ హార్మోనిస్టు వినాయకరాజు, కళాకారులు ఎస్‌కె. సైదులు, ఉప్పు కృష్ణారావు, గుండు వెంకటేశ్వర్లు, ఎస్‌కె ముస్తఫా, శ్రీరామ్‌కుమార్, తిరుమలాంబ, అశ్విని, హనుమారెడ్డి, పిల్లుట్ల వెంకటేశ్వర్లు, పాండురంగాచారి,సంజీవరెడ్డి, శివ, ఖాసీం, ధర్మయ్యగౌడ్, శివరాం, భద్రయ్యాచారి, నాగయ్య యాదవ్, శ్రీను, నాగిరెడ్డి, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


హుజూర్‌నగర్ : రేవంత్, ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మునగాల మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని, నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్, వంగవేటి వెంకటగురుమూర్తి, నల్లపాటి నాగేశ్వరరావు, నల్లపాటి పురుషోత్తం, చిల్లంచర్ల శ్రీనివాసరావు, పెనుగొండ దుర్గాప్రసాద్, వాసా శ్రీనివాసరావు, దేవరశెట్టి శ్రీను, గన్నారపు వెంకన్న, మద్ది మల్లికార్జున్, సతీష్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

హుజూర్‌నగర్ : ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం హుజూర్‌నగర్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. కార్యాక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.అనంత రాములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు వి.నర్సింహారావు, పి.లక్ష్మీనర్సింహారావు, ఎస్.శ్రీనివాస్, వి.నాగేశ్వరరావు, జి.విద్యాసాగర్, ఎం.వెంకటనారాయణ, రమేశ్, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీసీలకు సగం ఎంపీ సీట్లు కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమాచారి

కోదాడ : త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సగం ఎంపీ సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెపల్లి కృష్ణమాచారి కోరారు. గురువారం కోదాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 8 పార్లమెంట్ స్థానాలు కేటాయించాల్సి ఉన్నప్పటికీ అన్ని పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల జనాభా గణన చేపట్టడం, బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నామినేటెడ్ పోస్టులలో కూడా బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం తరపున నల్గొండ పార్లమెంట్ స్థానానికి కోదాడకు చెందిన ఇనుగుర్తి వెంకటరమణాచారిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, నిగిడాల వీరయ్య, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..


మునగాల : ఆకుపాములలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన వేడుకలు


హుజూర్‌నగర్ : గోవిందాపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో..

మునగాల మండలం ఆకుపాముల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందాపురంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మోతె మండలం కూడలిలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. – సాక్షి నెట్‌వర్క్


మోతె : కూడలిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో..

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

అనంతగిరి : ఆటో బోల్తా పడి ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రంలోని అనురాగ్ కాలేజీ సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ నుంచి అమీనాబాద్ వైపు ఇద్దరు మహిళా ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అనంతగిరిలోని అనురాగ్ కాలేజీ సమీపంలోకి రాగానే అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో అనంతగిరి గ్రామానికి చెందిన గరిడేపల్లి ప్రమీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ప్రయాణికురాలు లక్ష్మి, ఆటోడ్రైవర్ దాసరి భిక్షంకు ఎలాంటి గాయాలు కాలేదు. కాగా, కోదాడ వైపు కారులో వెళ్తున్న ప్రయాణికులు ఈ ప్రమాదాన్ని గమనించి గాయపడిన ప్రమీలను కారులో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి


బోరు పనులు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు

నడిగూడెం : మండలంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు కరివిరాల, వెంకట్రాంపురం, తెల్ల బల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట, శ్రీరంగాపురం, బృందావనపురం గ్రామాల్లో ఎమ్మెల్యే నలమాద పద్మావతి నిధులతో తాగు నీటి బోర్లు ఏర్పాటు, పైప్‌లైన్ పనులను ప్రారంభించి మాట్లాడారు. కరివిరాల మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె.జానీ, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.